గ్రామాల్లో అత్యవసర వైద్య సేవలు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మల్హార్ : అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

మల్హార్/ కాటారం, జనవరి 7 : గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తేవడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం ఆయన మల్హార్ మండలం కొయ్యూరులో నూతన అంబులెన్స్‌ను కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. యాస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు ఎలక్ట్రానిక్ స్కూటీలు పంపిణీ చేశారు. కాటారంలో ట్రస్మా ఆధ్వర్యంలో ఆదర్శ స్కూల్‌లో నిర్వహించిన డివిజన్ స్థాయి క్రీడోత్సవ్-2025 బహుమతుల ప్రదానోత్సవానికి మంత్రి హాజరై విజేత జట్లకు షీల్డ్‌లను అందజేశారు. అంతకుముందు మండలకేంద్రంలో పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ రాహుల్‌శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.10లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో చేపడుతున్న మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మాణం, శ్రీపాదకాలనీలో రూ.10లక్షలతో చేపడుతున్న సైడ్ డ్రైన్ల నిర్మాణం, జాతీయ రహదారి నుంచి అయ్యప్ప గుడి వైపు వెళ్లే దారిలో రూ.15లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. జిల్లాలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లకు స్కూటీలు అందజేస్తున్నట్లు తెలిపారు. మల్హార్ మండలానికి 5, భూపాలపల్లికి 15 స్కూటీలు ఇచ్చామన్నారు. అంగన్‌వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కాటారంలో ఇంజినీరింగ్ కళాశాలను తెస్తామన్నారు. ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం, మినీస్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి నేతృత్వంలో సీఐ నాగార్జునరావు, ఎస్సైలు అభిషన్, నరేశ్, హేమలత బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమాల్లో సంక్షేమ అధికారి చిన్నయ్య, డీఎంహెచ్‌వో మధుసూదన్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఈలు సాయిలు, శేషగిరిరావు, ట్రస్మా ఏరియా కమిటీ ప్రతినిధులు కొట్టె శ్రీశైలం, జనగామ కరుణాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌రావు, వెంకటేశ్‌గౌడ్, వెంకటేశ్వర్లు, మంజుల, రమణారెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనతోనే అభివృద్ధి

మంత్రి సీతక్క

తాడ్వాయి : మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ములుగురూరల్/తాడ్వాయి/గోవిందరావుపేట, జనవరి 7 : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ఆమె జిల్లాలో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ములుగు మండలంలోని జాకారం డీటీసీ మైదానంలో ఐదు రోజులుగా నిర్వహించిన పోలీస్ శాఖ క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. మంత్రి సీతక్క హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తాడ్వాయి మండలంలోని కొడిశాల నుంచి పోచాపూర్ వరకు రూ.4కోట్ల10లక్షల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు, ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి బొల్లేపల్లి వరకు రూ.4కోట్ల10 లక్షల నిధులతో బీటీ రోడ్డు, ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పోచాపూర్, బందాల వరకు రూ.3కోట్ల 80 లక్షల నిధులతో బీటీ రోడ్డు, పోచాపూర్‌లోని మినీ గురుకులంలో రూ.40లక్షల నిధులతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం పనులకు ఆమె ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, డీఎఫ్‌వో రాహుల్‌కిషన్‌జాదవ్‌తో కలిసి మంగళవారం శంకుస్థాపనలు చేశారు. అనంతరం పోచాపూర్‌లోని మినీ గురుకులంలో విద్యార్థులతో కలిసి నృత్యం చేశారు. అక్కడి వంట గదిని పరిశీలించారు. గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాను మంత్రి సీతక్క ప్రారంభించి ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే అధికారులకు ఫిట్‌నెస్ ఎంతో అవసరమని తెలిపారు. జాకారంలో ఎస్పీ శబరీష్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అడిషనల్ ఎస్పీ సదానందం, డీఎస్పీలు రవీందర్, కిశోర్‌కుమార్, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తాడ్వాయిలో ఆర్డీవో వెంకటేశ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశం, డీపీవో దేవరాజ్, ఆర్టీసీ డీఎం జ్యోత్స్న, అధికారులు పాల్గొన్నారు. గోవిందరావుపేటలో కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఎల్‌డీఎం జయప్రకాశ్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, సీజీఎంఎం సీఈవో షఫీఉల్లా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & ADDRESS
I, BETHI SAMPATH (old Name), R/O.H.No.2-65, Kondaparthy, Hanamkonda, Warangal, T.S. Have changed My Name & Address as BETHI SAMPATH REDDY (New-Name), R/o. H.No. 24-4-268/A/15, Darga Kazipet, Kazipet Mandal, Hanumakonda Dist. T.S. (New Address).
NTW-000

CHANGE OF NAME
I, POLEPALLY SANTHOSH REDDY S/o NARAYANA REDDY (New Name) R/o H.No. 9-44/6/1, Malkapur Village, Chilpur Mandal, Jangaon District-506145.TG. I have changed my name from POLEPELLY SANTOSH REDDY to POLEPALLY SANTHOSH REDDY Both Names are one and Same person.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED TELECALLERS
jobs Apply Now!
★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.
NTW-7708

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలం

పట్టించుకోని అధికారులు

మంచినీళ్ల బావి స్థలంలో ఏర్పాటు చేసిన రేకులషెడ్

ములుగు, జనవరి 7(నమస్తేతెలంగాణ) : గ్రామపంచాయతీగా ఉన్న ములుగు మున్సిపాలిటీగా మారుతున్న క్రమం లో గ్రామపంచాయతీకి చెందిన ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. ములుగు గ్రామపంచాయతీ పక్కనే ఉన్న జాకారం గ్రామపంచాయతీ శివారులో 20ఏళ్ల క్రితం మంచినీటి సౌకర్యం కోసం మూడు ఎకరాల భూమిని ములుగు గ్రామపంచాయతీ ద్వారా కొనుగోలు చేసి మంచినీటి బావిని తవ్వించారు. ఆ బావి నుంచి గట్టమ్మ దేవాలయం వద్ద నిర్మించిన వాటర్ ట్యాంకు ద్వారా ములుగు గ్రామపంచాయతీ పరిధిలోని పలు కాలనీలకు మంచినీటిని అందించే వారు. మిషన్ భగీరథ నల్లాలు వచ్చిన తర్వాత ఈ నీటి వినియోగం తగ్గింది. కాగా, ములుగు జీపీకి చెందిన ఈ మూడు ఎకరాల స్థలం కొంతకాలంగా కబ్జాకు గురవుతూ వస్తున్నది. చుట్టుపక్కల రైతులు ఇప్పటికే కొంత స్థలాన్ని కబ్జాకు పాల్పడగా, ఇటీవల జాతీయ రహదారి వెంట రేకుల షెడ్‌తో దుకాణాన్ని ఏర్పాటు చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో సదరు భూమిలో జాకారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంకీఫుడ్‌కోర్ట్‌ను సైతం ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. ఈ విషయమై ములుగు ఈవోను వివరణ కోరగా మంకీఫుడ్ కోర్ట్ నిర్మించిన ప్పటి నుంచి సదరు స్థలాన్ని జాకారం గ్రామపంచాయతీ వారు పర్యవేక్షిస్తున్నారని, కబ్జాకు గురైన విషయం తమ దృష్టికి రాలేదని అన్నారు. ఇదే విషయమై జాకారం గ్రామపంచాయతీ కార్యదర్శిని ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. మొత్తానికి జాతీయ రహదారి వెంట ఉన్న విలువైన స్థలాన్ని కొద్దికొద్దిగా కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తుండగా అదే దారి వెంట నిత్యం ప్రయాణాలు చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వీరమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మల్హార్, జనవరి 7 : మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన బొమ్మ వీరమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె భర్త బొమ్మ మల్లారెడ్డి, కుటుంబ సభ్యులను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ తాజొద్దీన్, మండల కో-ఆప్షన్ మాజీ సభ్యుడు అయూబ్ ఖాన్, మాజీ సర్పంచులు శనిగరం రమేశ్, లింగమూర్తి ఉన్నారు.

మర్రిపల్లిలో జిల్లా ఎపిడమిక్ టీం పర్యటన

కాటారం, జనవరి 7 : మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయతీ పరిధి మర్రిపల్లిలో వైద్యఆరోగ్యశాఖ జిల్లా ఎపిడమిక్ టీం స్థానిక పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందితో కలిసి మంగళవారం పర్యటించింది. గ్రామంలో ఒకరికి మలేరియా పాజిటివ్ రావడంతో అప్రమత్తమై నియంత్రణ చర్యలు చేపట్టారు. వైద్యశిబిరం నిర్వహించి పలువురు జ్వర పీడితులకు రక్త పరీక్షలు చేశారు. ఇంటింటా తిరిగి పీవర్ సర్వే చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ తిరుపతిరెడ్డి, ఎపిడమిక్ టీం సభ్యులు రమేశ్‌కుమార్, పరమేశ్వర్, గోపీకృష్ణ, సతీశ్, రాజు, ఏఎన్‌ఎం సుజాత పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

వెంకటాపురం(నూగూరు), జనవరి 7 : మండల పరిధిలోని రామచంద్రాపురం నుంచి ఎదిర వరకు చేపట్టిన ఆర్‌అండ్‌బీ రోడ్డు మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ కన్వీనర్ పర్శిక సతీశ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌అండ్‌బీ రోడ్డు మరమ్మతుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించినా నేటి వరకు పనులు పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల నుంచి రోడ్డు పనులు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనులు పూర్తి చేయకుంటే ఆందోళనలు తప్పదన్నారు. తాటి రాంబాబు, సరస్వతి, అశోక్, శైలజ, శిరీష, అర్జున్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా క్లినిక్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో

వెంకటాపూర్, జనవరి 7 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్‌ను డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు మంగళవారం సందర్శించారు. క్లినిక్‌కు వచ్చే రోగుల వివరాలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ రిషిత, వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఆశ డే సమావేశంలో పాల్గొని ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ రిషిత, ఇంచార్జీ డెమో సంపత్, కమిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణసంపద రావు, పిహెచ్ ఎన్ శోభ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రోవైడర్స్ సంఘమిత్ర, భవ్యశ్రీ పాల్గొన్నారు.

ఇసుక సొసైటీల్లో చిచ్చు పెడుతున్న గిరిజనేతరులు

మంగపేట, జనవరి 7 : ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజన ఇసుక సొసైటీల్లో పెత్తనం చెలాయించేందుకు కొందరు గిరిజనేతరులు గొడవలు సృష్టిస్తున్నారని ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేరుకే గిరిజన ఇసుక సొసైటీలు ఉన్నాయని, పెత్తనమంతా గిరిజనేతరులదేనని తెలిపారు. ట్రైబుల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, వారి గ్రామానికి న్యాయబద్ధంగా ఇవ్వాల్సిన జీవనోపాధి డబ్బులు కూడా ఇవ్వకుండా రైజింగ్ కాంట్రాక్టర్లకు కొందరు గిరిజనేతరులు అడ్డుపడుతూ తమ రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తున్నారని అన్నారు. సమావేశంలో ఆదివాసీ ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, నాయకులు తోలెం నర్సింహారావు, పొదెం నాగేశ్, అన్నెబోయిన సమ్మయ్య, నల్లబోయిన లక్ష్మణ్ రావు, తోలెం సుధాకర్, కొమరం రవి, గోవర్ధన్, పీ సారయ్య పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న అధికారులు

ములుగురూరల్, జనవరి 7 : గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం దాన కిశోర్ మంగళశారం సాయంత్రం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా నుంచి కలెక్టర్ టీఎస్ దివాకర, అధికారులు పాల్గొన్నారు. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ గవర్నర్ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పూర్తయిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని అన్నారు. కలెక్టర్ వీసీలో మాట్లాడుతూ కొండపర్తిలో ఉన్నత శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. పలు కంపెనీలకు చెందిన సిబ్బంది నాణ్యమైన విద్యను అందించేందుకు సహకరించారని తెలిపారు. పాఠశాల భవనం సైతం పూర్తి కావస్తుందని తెలిపారు. ఈ వీసీలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చైనా మాంజా అమ్మితే కేసులు

టేకుమట్ల, జనవరి 7 : చైనా మాంజా అమ్మితే వ్యాపారులపై, వాడిన వారిపై కేసులు తప్పవని ఎస్సై ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని కిరాణా షాపులను సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేశారు. పతంగులకు చైనా మాంజా వాడొద్దని ప్రజలకు సూచించారు.

పల్లె పోరుకు సన్నద్ధం

- ఓటరు తుది జాబితా విడుదల
- భూపాలపల్లి జిల్లాలో 240 జీపీలు
- 1944 వార్డులు, 2,044 పోలింగ్ స్టేషన్లు
- 2,77,982 మంది ఓటర్లు
- పెరిగిన మహిళా ఓటర్లు
- ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

జయశంకర్ భూపాలపల్లి. జనవరి 7 (నమస్తే తెలంగాణ) : పంచాయతీ పోరుకు పల్లెలు సన్నద్ధమవుతున్నాయి. గ్రామాల్లో ఎన్నికల వేడి ప్రారంభమయింది. బరిలో నిలిచేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. ఎన్నికల కమిషన్ సోమవారం తుది ఓటరు జాబితా విడుదల చేయడంతో అధికారులు సైతం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లాలో 240 గ్రామ పంచాయతీలుండగా 1,944 వార్డులు , 2,77,982 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,36,952 మంది పురుషులు, 1,41,022 మంది మహిళలు ఉన్నారు. 11 మండలాల్లో 2,044 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు సిబ్బంది నియామక ప్రక్రియతో పాటు అదనంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల ఓవరాయిలింగ్, సిబ్బందికి శిక్షణ తదితర ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తిస్తూ బందోబస్తు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

240 జీపీలు, 1,944 వార్డులు

జిల్లాలోని 240 గ్రామ పంచాయతీల్లో 1,944 వార్డుల్లో ఎన్నికలు జరుగనున్నాయి. భూపాలపల్లి మండలంలో 26 జీపీలు, 216 వార్డులు, 216 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. అలాగే చిట్యాల మండలంలో 24 జీపీలు, 204 వార్డులు, 204 పీఎస్‌లు, గణపురం మండలంలో 17 జీపీలు, 158 వార్డులు, 158 పీఎస్‌లు, కాటారం మండలంలో 24 జీపీలు, 210వార్డులు , 210 పీఎస్‌లు, మహాదేవపూర్ మండలంలో 18 జీపీలు, 182 వార్డులు, 182 పీఎస్‌లు, మల్హార్ మండలంలో 15 జీపీలు, 128 వార్డులు, 128 పీఎస్‌లు, మొగుళ్లపల్లి మండలంలో 26 జీపీలు, 212 వార్డులు, 212 పీఎస్‌లు, మహాముత్తారం మండలంలో 24 జీపీలు, 196 వార్డులు, 196 పీఎస్‌లు, పలిమెల మండలంలో 8 జీపీలు, 82 వార్డులు, 82 పీఎస్‌లు, రేగొండ మండలంలో 35 జీపీలు, 314 వార్డులు, 314 పీఎస్‌లు, టేకుమట్ల మండలంలో 23 జీపీలు, 182వార్డులు,182పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.

బీఆర్ఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

బీఆర్ఎస్ గోపాలపూర్ గ్రామ నూతన కమిటీ

చిట్యాల/ టేకుమట్ల, జనవరి 7 : బీఆర్ఎస్ గోపాలపురం, టేకుమట్ల గ్రామ కమిటీలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గోపాలపురం గ్రామ అధ్యక్షుడిగా కొండ కృష్ణ, ఉపాధ్యక్షుడిగా మాట్ల భద్రయ్య, ప్రధాన కార్యదర్శులుగా గోవిందు, నాగరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా శ్రీరామ్, సదయ్య, యూత్ అధ్యక్షుడిగా అంబాల రాజు, యూత్ ప్రధాన కార్యదర్శిగా కోరుకొప్పుల ప్రసన్నకుమార్, బీసీసెల్ అధ్యక్షుడిగా మామిడి శెట్టి రాజును ఎన్నుకున్నారు. టేకుమట్ల అధ్యక్షుడిగా నిమ్మల స్వామి, ఉపాధ్యక్షులుగా తుమ్మల నాగరాజు, మేకల మొగిలి, ప్రధాన కార్యదర్శిగా మాదారపు ప్రభాకర్, సహాయక కార్యదర్శిగా సరికొమ్ముల ప్రభాకర్, సంయుక్త కార్యదర్శిగా బూస శ్రీను, కోశాధికారిగా మాట్ల వెంకటేశ్, ముఖ్య సలహాదారులుగా ఆకోజు వర్దాచారి, మామిండ్ల ఎల్లస్వామి, బందెల శ్రీను, మారపల్లి రాజకొమురు, ఒడెల రాజు, కార్యవర్గ సభ్యులుగా తూర్పాటి రాములు, రాజయ్య, మొగిలి, వీరయ్య కుమారస్వామి, మచ్చ పోశాలు ఎన్నికయ్యారు. కార్యక్రమాల్లో చిట్యాల మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్‌గౌడ్, మడికొండ రవీందర్ రావు, నాయకులు పిట్ట సురేశ్, కాట్రేపుల కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డీ రాజు, సంజీవ్, టేకుమట్ల మండల అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు బొడ్డు సదయ్య, రఘు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఐలయ్య, రాజు పాల్గొన్నారు.

రహదారి భద్రత సమష్టి బాధ్యత

భూపాలపల్లి రవాణా శాఖ అధికారి సంధాని

వాహనదారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సంధాని

గణపురం, జనవరి 7 : రహదారి భద్రత సమష్టి బాధ్యత అని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ ప్రధాన చౌరస్తాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆటో యూనియన్, ద్విచక్ర వాహన యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడుపొద్దని, ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్ చెయ్యొద్దన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దని, వాహనానికి కావాల్సిన అన్ని పత్రాలు ఉండాలన్నారు. దేశంలో ఎక్కువ మరణాలు రోడ్డు ప్రమాదాలతోనే జరుగుతున్నాయన్నారు. అందుకు ప్రధాన కారణాలు అవగాహన లోపం, అజాగ్రత్త వల్లే అన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ఎంవీఐ శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ రఫీ పాల్గొన్నారు.

జాతీయ, రాష్ట్రస్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులు

ఏటూరునాగారం, జనవరి 7 : జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని తమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటుతున్నారని మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మడే నాగేశ్వర్‌రావు అన్నారు. ఇదే పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి సీహెచ్ మాసయ్య ఈనెల 10నుంచి 12వ తేదీ వరకు మహారాష్ట్రలో నిర్వహించే ఎస్‌జీఎఫ్ఐ తెలంగాణ టీం 14యేళ్ల విభాగంలో ఖో-ఖో జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటారని, గత నెల 30,31 తేదీల్లో జార్ఖాండ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలో 9వ తరగతికి చెందిన రవి పాల్గొన్నట్లు తెలిపారు.

గత అక్టోబర్‌లో మహబూబ్ నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో ఎం ఆదిత్య పాల్గొన్నాడని తెలిపారు. గత నెలలో 28,29ల్లో కొల్లాపూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 9వ తరగతికి చెందిన చింటూ, ఉమేశ్‌లు ఖోఖో పోటీలో పాల్గొని పాఠశాలకు గుర్తింపు తీసుకవచ్చారని హెచ్ఎం తెలిపారు. ఈ మేరకు క్రీడాకారులను మంగళవారం ప్రశంసించారు. కార్యక్రమంలో వార్డెన్ రాజారం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భగీరథ నీటి పంపిణీ సామర్థ్యం పెంచాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

మొగుళ్లపల్లి/ చిట్యాల/ టేకుమట్ల/ కృష్ణకాలనీ, జనవరి 7 : పాఠశాలలో మిషన్ భగీరథ నీటి పంపిణీ సామర్థ్యం పెంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. మిషన్ భగీరథ నీరు ఉదయం వేళలో సరిపడా రావడం లేదని, రానున్న వేసవి కాలం దృష్ట్యా నీటి పంపిణీనిపెంచాలని కోరారు. వెంటనే ఆయన అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల ప్రహరీ పూర్తి స్థాయి నిర్మాణం, సీసీరోడ్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కావాల్సిన ప్రణాళికలు వేసి అందజేయాలని ఈడబ్ల్యూఐడీసీ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో 36మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, ఆర్ఐ సురేందర్‌రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు పాల్గొన్నారు. అలాగే స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంగా నాలుగు మండలాల పరిధిలో నిర్వహించిన క్రీడలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి మధువంశీకృష్ణ, సీఐ మల్లేశ్‌యాదవ్, జిల్లా యువజన శాఖ క్రీడా అధికారి చిర్ర రఘుగౌడ్, ఒడితల పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక, నాయకులు పాల్గొన్నారు. టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థులకు మాతృశ్రీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గైడ్లను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌